# గణితం ప్రమేయం.. ఏ వస్తువుకైనా అస్తిత్వం

డీఎస్సీ ప్రత్యేకం
మ్యాథ్స్ మెథడ్

**జూలై 28వ తేదీ తరువాయి..**

- ఈయన మొదటి n సహజ సంఖ్యల వర్గాల మొత్తం $n(n+1)(2n+1)/6$ అనే సూత్రాన్ని ఇచ్చాడు.
- ఈయన మొదటి n సహజ సంఖ్యల ఘనాల మొత్తానికి $\left[\frac{n(n+1)}{2}\right]^2$ అనే సూత్రాన్ని ఇచ్చాడు.

**నోట్:** ఈయన హీరోన్ అనే సూత్రాన్ని అతడి కంటే ముందుగానే కనిపెట్టిన టాలమీ సిద్ధాంతానికి ఉపపత్తిని అందించాడు. హీరోన్ సూత్రం= $\sqrt{s(s-a)(s-b)(s-c)}$

- $ax+by=c$, $ax^2+bx+c= 0$ వంటి సమీకరణాలకు సాధన ఇచ్చాడు.

**నోట్:** ఈయన అంకగణితం నుంచి బీజగణితాన్ని వేరు చేసి ఒక ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేసి దాన్ని కుట్టుక అని పేరును సూచించిన వ్యక్తి.

**శ్రీనివాస రామానుజన్**

- ఈయన 1887, డిసెంబర్ 22న మద్రాస్‌లోని ఈరోడ్ అనే గ్రామంలో ఒక పేద వైష్ణవ కుటుంబంలో జన్మించాడు.
- ఈయన జయంతి సందర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- ఈయన జన్మించి 2012 నాటికి 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2012వ సంవత్సరాన్ని జాతీయ గణిత సంవత్సరంగా భారత ప్రభుత్వం ప్రకటించింది (మన్మోహన్ సింగ్).

**ఈయన పరిశోధన చేసిన అంశాలు**

1) ప్రైమ్ నంబర్స్ (ప్రధాన సంఖ్యలు)
2) మ్యాజిక్ స్క్వేర్స్ (వింత చదరాలు/ మాయా చదరాలు)
3) కంటిన్యూడ్ ఫంక్షన్స్ (విడత భిన్నాలు)
4) మాక్‌టీటా ఫంక్షన్స్ (రామానుజన్ చివరి దశకంలో పరిశోధన చేసిన అంశం)
5) పార్టిసన్ ఆఫ్ నంబర్స్
6) ఎలిప్టిక్ ఇంటిగ్రల్

**ప్రత్యేకతలు**

- ఈయన శుద్ధగణిత శాస్త్రజ్ఞుల్లో ప్రథముడు.
- ఈయన పరిశోధనలన్నీ కూడా సంఖ్యావాదానికి సంబంధించినవి.
- భారతదేశ గణితానికి ప్రపంచ పటంలో గుర్తింపు తెచ్చిన మొదటి భారతీయుడు.
- ఈయన బెర్నౌలీ సంఖ్యలపై ఎక్కువగా పరిశోధనలు చేసి వ్యాసాలు రాశాడు (ఇది ఈయనకు బాగా గుర్తింపు తెచ్చిన వ్యాసం).

**గణితానికి చేసిన సేవలు**

- సమున్నత సంయుక్త సంఖ్యలు– ఏ సంఖ్యకు అయితే దానికి ముందున్న సంఖ్య కంటే ఎక్కువ కారణాంకాలు ఉంటాయో ఆ సంఖ్యలను సమున్నత సంయుక్త సంఖ్యలు అంటారు.

**ఉదా:** 2, 3, 4 లో 4 కు ఎక్కువ కారణాంకాలు. కాబట్టి 4 ను సమున్నత సంయుక్త సంఖ్య అంటారు.

- గోల్డ్‌బ్యాక్ కంజక్చర్– 2 కంటే పెద్దదైన ప్రతి సంఖ్యను కూడా 2 ప్రధానాంకాల మొత్తంగా రాయవచ్చు.

**ఉదా:** 6= 3+3, 8= 3+5

- స్ట్రింగ్ థియరీ– దీన్ని నేడు క్యాన్సర్ పరిశోధనలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

$$3 = \sqrt{9} = \sqrt{1+2\times4} = \sqrt{1+2\times\sqrt{16}}$$
$$2 = \sqrt{4}$$

- ఈయన వర్గమూలాల గూడును (సుడును) ప్రతిపాదించాడు.
- ఈయనకు సంఖ్యల సర్వసమానత్వం, సౌష్టవాల పై విజ్ఞానం ఎక్కువ.
- 2 తో ప్రారంభించి వరుస ప్రధానాంకాల లబ్ధంగా రాయడం చేశాడు. ఈ లబ్దానికి 1/4 కలుపగా మిశ్రమ భిన్నాల వర్గాల ఏర్పడతాయని వివరించాడు. దీనిలో ఒక భిన్నం 1/2 అవుతందని పేర్కొన్నాడు.

$$2 + \frac{1}{4} = \frac{9}{4} = \left(\frac{3}{2}\right)^2 = \left(1\tfrac{1}{2}\right)^2$$
$$2\times3 + \frac{1}{4} = \left(\frac{25}{4}\right) = \left(\frac{5}{2}\right)^2 = \left(2\tfrac{1}{2}\right)^2$$



**నోట్:** మిశ్రమ భిన్నాలను ఇంపైన కూర్పుగా అమర్చిన గణిత శాస్త్రవేత్త.

- రామానుజన్ నంబర్– 1729
- ఇది రెండు గణాల మొత్తం రెండు విధాలుగా రాయగల అతిచిన్న సంఖ్య $= 1729 = 10^3+9^3 = 12^3+1^3$

**రామానుజన్‌కు లభించిన గౌరవాలు**

- ది ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ కాలేజ్
- ది ఫెలో ఆఫ్ రాయల్ ట్రినిటీ కాలేజ్
- ఈయన రెండు కాలేజీల్లో కూడా సభ్యత్వం పొందిన మొదటి భారతీయ గణిత శాస్త్రవేత్త.

**నోట్:** గణితంలో ఈయన ప్రతిభను గుర్తించింది రామస్వామి అయ్యర్. ఈయనకు లండన్‌లో గణిత అధ్యయనానికి తోడ్పడింది జీహెచ్ హార్డీ

**రామానుజన్‌పై ప్రముఖుల వ్యాఖ్యలు**

1) జీహెచ్ హార్డీ– రామానుజన్ ఒక వ్యక్తి కాదు. ఈయన గణిత ప్రపంచానికి దైవం ప్రసాదించిన గొప్ప వరం.
2) రిచర్డ్ ఆస్కే– రామానుజన్ 100 సంవత్సరాల తర్వాత జన్మించి ఉంటే బాగుండేది.

రామానుజన్‌కు భారత్ ఇచ్చిన గౌరవాలు

- 1962లో తపాలా బిళ్లను ప్రచురించింది.
- 2011లో ఈయన జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.
- 2016లో రామానుజన్ జీవిత కథ ఆధారంగా 'The man who know Infinity' అనే బయోపిక్‌ను తీశారు.

**నోట్:** రామానుజన్ చిన్న వయస్సులో ఉన్నప్పుడు తన తరగతి ఉపాధ్యాయుడు ఏదైనా ఒక సంఖ్యను అదే సంఖ్యతో భాగించగా 1 వస్తుందని సాధారణీకరణ చేయగా వెంటనే '0/0=1' వస్తుందా అని ప్రశ్నించాడు.

- $\sqrt{x}+y = 7$, $x+\sqrt{y} = 11$లలో x, y విలువలు ఎంత అని తన సీనియర్ విద్యార్థి ప్రశ్నించడంతో x= 9, y= 4 అని వెంటనే సమాధానం ఇచ్చిన గణిత శాస్త్రవేత్త.
- ఈయన కారె రచించిన సినాప్సిస్ అనే గ్రంథానికి రిఫరెన్స్ గ్రంథాలు సొంతంగా రచించాడు (6165 సిద్ధాంతాలు).

**నోట్:** ఈయన రాసిన వ్యాసాలు ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ పత్రికల్లో ప్రచురితం అయ్యేవి.

- ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీని 1907లో స్థాపించారు. దీని మొదటి అధ్యక్షుడు రామస్వామి అయ్యర్.

**వరాహమిహిరుడు**

- ఈయన క్రీ.శ. 505లో మాల్వా పరిసర ప్రాంతంలోని ఆదిత్యదాసు అనే దంపతులకు జన్మించాడు.
- ఈయనను వరహా, మిహిర్ అనే పేర్లతో పిలుస్తారు.

**ఈయన రచించిన గ్రంథాలు**

1) పంచసిద్ధాంతిక– ఈయన 5 గ్రంథాలను సంయుక్తంగా కలిపి పంచసిద్ధాంతిక అని నామకరణం చేశాడు. అవి.. 1) సూర్య సిద్ధాంతం, 2) రోమాక సిద్ధాంతం, 3) పాలిసి సిద్ధాంతం, 4) వశిష్ట సిద్ధాంతం, 5) పైతామహ సిద్ధాంతం

- ఇది త్రికోణమితిపై చర్చ కలిగిన గ్రంథం.

2) బృహత్ సంహిత– దీనిలో 106 అధ్యాయాలు ఉన్నాయి.
3) జ్యోతిష్యశాస్త్రం– ఇది హిందూ జ్యోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రాల గురించి వివరణ ఇస్తుంది.

- ఈయన జ్యోతిష్యశాస్త్రంలో 10 గ్రంథాలు రాశాడు. అవి.. 1) బృహత్ జాతక, 2) లఘు జాతక, 3) వరాహ/ సమాస సంహిత, 4) వరాహ యోగ యాత్ర, 5) యోగ యాత్ర, 6) తిక్కని యాత్ర, 7) బృహత్ వివాహ పాటల్, 8) లగ్న వారాహి, 9) కుతూహల మంజరి, 10 దైవజ్ఞ, వల్లభ

**గణితానికి చేసిన సేవలు**

- $\sin^2x + \cos^2x = 1$
- $\sin^2x= 1-\cos2x/2$ వంటి సూత్రాలను ప్రతిపాదించాడు.
- ఆర్యభట్ట ప్రతిపాదించిన Sine పట్టికల కచ్చితత్వాన్ని ఈయన అభివృద్ధి చేశాడు.
- Combinatoricsపై పరిశోధనలు చేశాడు.
- ప్రతిబింబించడం– కణాలు వెదజల్లడం వల్ల
- వక్రీభవనం– కణాలు చొచ్చుకుపోవడం వల్ల ఏర్పడును అని వివరించాడు.

**మహావీరుడు**

- ఈయన మైసూర్ ప్రాంతానికి చెందినవాడు.
- ఈయన సున్నా నియమాలు కనిపెట్టాడు.

**రచించిన గ్రంథాలు**

- గణితసార సంగ్రహం
- ఇది సంస్కృత భాషలో ఉంది.
- దీనిలో ప్రారంభ శ్లోకం 'గణిత శాస్త్ర ప్రశంస'– ఈ శ్లోకంలో గణితం అనేది ఏ విధంగా, ఏయే శాస్త్రాల్లో ఉపయోగపడుతుందో వివరించాడు.
- ఈ గ్రంథంలో లౌకికే వైదికే వాపి తత్సర్వం గణితానం వినానహి అనే శ్లోకంలో గణితం ఉపయోగాలు చెప్పాడు.

**నోట్:** త్రిలోకాల్లో, సకలచరాల్లో గణితం ప్రమేయం లేకుండా ఏ వస్తువుకు కూడా అస్తిత్వం లేదని నొక్కి చెప్పాడు.

- గణితసార సంగ్రహం అనే గ్రంథాన్ని సారసంగ్రహ గణితం అనే పేరుతో తెలుగులోకి పావులూరి మల్లన్న అనువాదం చేశాడు.
- సారమతి తెలుగు అనువాద సహిత గ్రంథం– విద్వాన్ విశ్వం

**శకుంతలాదేవి**



- ఈమె హ్యూమన్ కంప్యూటర్‌గా ప్రసిద్ధురాలు.
- ఈమె జీవిత చరిత్ర ఆధారంగా 2020లో సినిమా తీశారు.
- ఈ సినిమాలో శకుంతలాదేవి పాత్రను పోషించింది– విద్యాబాలన్.

## భాస్కరాచార్య-1



- ఈయన కేరళ రాష్ట్రానికి చెందినవాడు.

**ఈయన రచించిన గ్రంథాలు..**

- లఘు భాస్కరీయం
- మహా భాస్కరీయం
- ఆర్యభట్టీయ భాష్యం

**గణితానికి చేసిన సేవలు**

- ఈయన 'Sine' పట్టిక అవసరం లేకుండా విలువ గణన చేయడానికి సూత్రాన్ని ఇచ్చిన ప్రథముడు.
- అంకగణితం, బీజగణితం సూత్రాలు నిరూపించే విధానాన్ని పట రూపంలో చెప్పిన శాస్త్రవేత్త.

**భాస్కరాచార్య–2**

- ఈయనే భాస్కరాచార్యుడిగా గుర్తింపు పొందాడు.
- ఈయన కర్ణాటక రాష్ట్రంలోని సహ్యాద్రి ప్రాంతం లో విజ్జలవిడ అనే గ్రామంలో క్రీ.శ. 1114లో జన్మించాడు.
- ఈయన తండ్రి మహేశ్వరుడు
- ఈయన ఆదర్శ గురువు బ్రహ్మగుప్తుడు
- భాస్కరాచార్యుడు తన కుమార్తె వివాహ ముహూర్తాన్ని నిశ్చయించడానికి జలఘటికా యంత్రాలను తయారు చేశాడు.
- కొన్ని అవాంఛనీయ సంఘటనల వల్ల భర్త మరణంతో కుంగిపోతున్న విషయాన్ని చూసి కుమార్తెకు గణితాన్ని నేర్పించి సిద్ధాంత శిరోమణి అనే గ్రంథాన్ని రచించాడు.

**నోట్:** ఈ సిద్ధాంత శిరోమణి అనే గ్రంథం పర్షియన్ భాషలోకి అనువదించాడు.

**రచించిన గ్రంథాలు**

- సిద్ధాంత శిరోమణి
- దీనిలో 4 అధ్యాయాలు ఉన్నాయి
- ఇది సున్నాను, దశాంశమానాన్ని కలిగి ఉన్న మొదటి గ్రంథం.
- దీన్ని ఇంగ్లిష్‌లోకి కోల్‌బ్రూక్ అనే శాస్త్రవేత్త అనువదించాడు.
- దీనిలోని అధ్యాయాలు (4) అవి.. 1) లీలావతి గణితం 2) బీజ గణితం 3) గణితాధ్యాయం 4) గోళాధ్యాయం

**లీలీవతి గణితం:** ఈ గ్రంథం అసలు పేరు పాటీ గణితం లేదా అంకగణితం

- ఈ గణితాన్ని లీలావతి గణితంగా నామకరణం చేసి భారతదేశ చరిత్రలో తన కుమార్తె పేరును చిరస్మరణీయం చేశాడు.
- భాస్కరాచార్యుడు ఈ గ్రంథంలో..

1) ద్రవ్యమార్పిడి (విదేశీ కొలతలు, వివిధ ప్రమాణాలు)
2) చతుర్విధ ప్రక్రియలు
3) వర్గం, వర్గమూలం
4) ఘనం, ఘనమూలం
5) ఏక నుంచి పరార్థ్య వరకు సంఖ్యలు ($1–10^{17}$)
6) సున్నాతో భాగహారం, అంకగణితంలో నిషేధించడం
7) రుణసంఖ్యలతో వర్గమూలాన్ని నిషేధించడం
8) విలోమ పద్ధతి 9) త్రైరాశికం
10) లాభనష్టాలు 11) ప్రస్తారాలు, సంయోగాలు
12) అంకశ్రేఢి, గుణశ్రేఢి
13) దశాంశ పద్ధతి గురించి వర్ణన కలదు.

**నోట్:** లీలావతి గణితం చరిత్ర గురించి ప్రముఖ రష్యన్ చరిత్రకారుడు 'ఫైజి' తెలియజేశాడు.

**బీజగణితం:** దీనిలో 213 శ్లోకాలు ఉన్నాయి.

- ఈ అధ్యాయంలో

1) ధన, రుణ రాశులతో వ్యవహారాలు 2) సున్నాతో పర్కికలు 3) కుట్టుక పద్ధతి 4) రెండో తరగతి అనిశ్చిత సమీకరణాలు 5) వర్గ సమీకరణాలు 6) భావిత వర్గసమీకరణాలు (ఇచ్చిన వర్గసమీకరణం ఒక వర్గం అయ్యేటట్లు తగిన పదాలను కలపడం లేదా తీసివేయడం ద్వారా ఏర్పడే వర్గ సమీకరణాలు) 7) కరణీయ సంఖ్యలు 8) సంకేత వ్యవహారాల గురించి ప్రస్తావన కలదు.

**గణితాధ్యాయం:** దీనిలో గ్రహాలకు సంబంధించిన విషయాలను వివరంగా పొందుపరిచాడు.

**గోళాధ్యాయం:** దీనిలో 15 భాగాలు ఉన్నాయి.

- రెండో గ్రంథం కరణ కుతూహలం. దీనిలో గ్రహాలు, వాటి గమనాల గురించి సంబంధించిన గణనలు ఉన్నాయి.

**భాస్కరాచార్యుడు గణితానికి చేసిన సేవలు**

- ఈయన స్వయంచాలిత యంత్రాలను తయారు చేశాడు.
- ఈయన సున్నా నియమాలను వివరించాడు.
- ప్రస్తారాలు, సంయోగాలు అనే విధానాన్ని ప్రతిపాదించాడు.
- బీజగణితంలో ధన, రుణ రాశుల ఉనికిని వివరించాడు.
- చలన రాశులకు కీలక, నీలక అనే పదాలను ఉపయోగించాడు.
- సామాన్య గణనలకు $\pi=\sqrt{10}$గా తీసుకోవచ్చని చెప్పాడు.
- ఈయన ప్రకారం $\pi$= 3.1255
- భూమి నీడల వల్ల చంద్రగ్రహణాలు, చంద్రకళలు ఏర్పడతాయని చెప్పాడు.
- ప్రతి డిగ్రీ Sine విలువలను కనుగొనే పద్ధతిని ప్రతిపాదించాడు.
- రోత్సథీరమ్ (Differentiation of a function) వంటి కలన గణిత అంశాలకు వివరణ ఇచ్చాడు.
- భూమికి ఆకర్షణశక్తి ఉందని వివరించాడు.

**నోట్:** ఈయన బ్రహ్మగుప్తుడి సిద్ధాంతాలతో ఉత్తేజితుడై తన జీవితమంతా గణిత పరిశోధనలతో గడిపిన వ్యక్తి.

రవి కుమార్
ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

**సమీర్‌లో 101 పోస్టులు**

ప్రభుత్వ రంగ సంస్థ సొసైటీ ఫర్ అప్లయిడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అండ్ రీసెర్చ్ (సమీర్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 101
- పోస్టులు: సీనియర్ రీసెర్చ్ అసిస్టెంట్, రీసెర్చ్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ తదితరాలు
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్/ఐటీ, ఫిజిక్స్, ఫిట్టర్, మెషినిస్ట్, టర్నర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 12
- వెబ్‌సైట్: https://sameer.gov.in

**హైదరాబాద్ ఐహెచ్‌ఎంలో..**

హైదరాబాద్ విద్యానగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లయిడ్ న్యూట్రిషన్ (ఐహెచ్‌ఎం)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: అసిస్టెంట్ లెక్చరర్ కమ్ అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్, పీఏ టు ప్రిన్సిపాల్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 30
- వెబ్‌సైట్: www.ihmhyd.org

**హెచ్‌ఎంటీలో...**

ప్రభుత్వ సంస్థ హెచ్‌ఎంటీ మెషిన్ టూల్స్ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్, డిప్యూటీ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ పీపీసీ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఆగస్టు 10
- వెబ్‌సైట్: www.hmtmachinetools.com

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ : జనరల్ స్టడీస్, గ్రూప్స్, తెలంగాణ చరిత్ర సంస్కృతి కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 1979లో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించిన రాష్ట్రం?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

1. **భారతదేశంలో అతి స్వల్పకాలంలో అమల్లో ఉన్న బ్రిటిష్ రాజ్యాంగ ప్రయోగాల్లో ఏది?**
   1. భారత కౌన్సిల్ చట్టం 1861
   2. భారత కౌన్సిల్ చట్టం 1892
   3. భారత కౌన్సిల్ చట్టం 1909
   4. భారత ప్రభుత్వం చట్టం 1919
2. **కింది వాటిలో ఏది భారత ప్రభుత్వ చట్టం–1935 లక్షణం కాదు?**
   1. కేంద్ర, ప్రావిన్సుల స్థాయిలో ద్వంద్వ పాలన
   2. ద్విసభా శాసనసభ
   3. ప్రావిన్సులకు స్వయం ప్రతిపత్తి
   4. అఖిల భారత ఫెడరేషన్
3. **భారత ప్రభుత్వ చట్టం–1935 ద్వారా ప్రతిపాదించి సమాఖ్యలో రాజా సంస్థానాలను చేర్చడం వెనుక బ్రిటిష్ వారి ఉద్దేశం?**
   1. రాజ సంస్థానాలపై ప్రత్యక్ష రాజకీయ పాలనా నియంత్రణ చేపట్టడం
   2. వలస రాజ్యంలో రాజులను కాలనీ పాలనలో చేర్చడం
   3. అంతిమంగా బ్రిటిష్ వారు రాజా సంస్థానాల రాజకీయ, పాలన అంశాలను స్వాధీన పరుచుకోవడం
   4. వలస సామ్రాజ్య సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జాతీయ నాయకులను అణచివేయడానికి రాజులను ఉపయోగించుకోవడం
4. **ఏదైనా భూభాగం ఆక్రమించుకోవడం, వదులుకోవడం దేని ద్వారా సంక్రమిస్తుంది?**
   1. సార్వభౌమాధికారం
   2. డిప్లొమాటిక్ అధికారం
   3. న్యాయాధికారం
   4. శాసనాధికారం
5. **ఏ బ్రిటిష్ ఇండియా చట్టం ద్వారా వైస్రాయ్ కార్య నిర్వాహక మండలిని పోర్ట్‌ఫోలియో లేదా శాఖల వ్యవస్థలో మార్పు చేసి, వైస్రాయ్ ఆధిపత్యాన్ని బలపర్చింది?**
   1. భారత కౌన్సిల్ చట్టం 1861
   2. భారత ప్రభుత్వ చట్టం 1858
   3. భారత కౌన్సిల్ చట్టం 1892
   4. భారత కౌన్సిల్ చట్టం 1909
6. **చార్టర్ చట్టం 1833లో పొందుపరచని అంశం వీటిలో ఏది?**
   1. తూర్పు ఇండియా కంపెనీ వ్యాపార కార్యకలాపాలు రద్దు కావాలి
   2. అత్యున్నత అధికారంలో మార్పులు జరిగి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ కౌన్సిల్‌గా మారాలి
   3. గవర్నర్ జనరల్ కౌన్సిల్‌కు అన్ని శాసన అధికారాలు కల్పించబడ్డాయి
   4. ఒక భారతీయున్ని న్యాయ సభ్యుడిగా గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో నియమించబడాలి
7. **కింది వివరణలు పరిశీలించండి.**
   భారత ప్రభుత్వం చట్టం 1935లోని కొన్ని ముఖ్యాంశాలు
   ఎ. గవర్నర్ ప్రావిన్సుల్లో ద్వంద్వ ప్రభుత్వం రద్దు
   బి. శాసన చర్యను వీటో చేయగల గవర్నర్ అధికారం, తామే శాసనం చేసే అధికారం
   సి. మత ప్రాతిపదికన ప్రాతినిధ్య సూత్రాన్ని రద్దు చేయడం
   **పై వివరణల్లో సరైనది?**
   1. ఎ 2. బి, సి
   3. ఎ, సి 4. ఎ, బి, సి
8. **మాంటేగ్ చేమ్స్‌ఫర్డ్ నివేదిక దేన్ని ఏర్పరిచినది?**
   1. భారత కౌన్సిల్ చట్టం 1909
   2. భారత ప్రభుత్వం చట్టం 1919
   3. భారత ప్రభుత్వం చట్టం 1935
   4. భారత స్వాతంత్ర్య చట్టం 1947
9. **భారత ప్రభుత్వ చట్టం 1935లో పొందుపరిచింది?**
   ఎ. ప్రావిన్స్‌ల స్వతంత్ర ప్రతిపత్తి
   బి. ఫెడరల్ కోర్టు ఏర్పాటు
   సి. కేంద్రంలో అఖిల భారత సమాఖ్య
   పై వివరణలో ఏది/ఏవి సరైనవి?
   1. ఎ, బి 2. బి, సి
   3. ఎ, సి 4. ఎ, బి, సి
10. **కింది వివరణలు పరిశీలించండి.**
    ఎ. భారతదేశంలో వ్యాపారంపై ఈస్ట్ ఇండియా కంపెనీ గుత్తాధిపత్యాన్ని చార్టర్ చట్టం 1853 రద్దు చేసింది
    బి. భారత ప్రభుత్వ చట్టం 1856 ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం తూర్పు ఇండియా కంపెనీని మొత్తానికి రద్దు చేసి భారత దేశ పాలన బాధ్యతను తానే ప్రత్యక్షంగా స్వీకరించింది
    కింది వాటిలో ఏది/ ఏవి సరైనవి?
    1. ఎ 2. బి
    3. ఎ, బి 4. ఎ కాదు, బి కాదు
11. **కింది వివరణలు పరిశీలించండి.**
    1. రాబర్ట్ క్లైవ్ మొదటి బెంగాల్ గవర్నర్ జనరల్
    2. విలియం బెంటింగ్ మొదటి భారత గవర్నర్ జనరల్
    **పై వివరణల్లో ఏది/ఏవి సరైనవి?**
    1. ఎ 2. బి 3. ఎ, బి
    4. ఎ, బి రెండూ కాదు
12. **భారత ప్రభుత్వ చట్టం 1935లో పొందుపరచిన 'ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్'ని 1950లో భారత రాజ్యాంగంలో కింది విధంగా పొందుపరిచారు?**
    1. ప్రాథమిక హక్కులు
    2. రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు
    3. రాష్ట్ర కార్య నిర్వహణాధికార విస్తృతి
    4. భారత ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ
13. **భారత రాజ్యాంగంలో కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాల పంపిణీకి గల ఆధారమైనది?**
    1. మార్లే –మింటో సంస్కరణలు 1909
    2. మాంటేగ్ చేమ్స్‌ఫర్డ్ చట్టం 1919
    3. భారత ప్రభుత్వం చట్టం 1935
    4. భారత స్వాతంత్ర్య చట్టం 1947
14. **కింది వాటిలో భారత ప్రభుత్వ చట్టం 1919 ప్రధాన లక్షణం/ లక్షణాలు ఏది/ ఏవి?**
    ఎ. ప్రావిన్సుల కార్యనిర్వాహక ప్రభుత్వంలో ద్వంద్వ పాలన ఏర్పాటు
    బి. ముస్లింలకు ప్రత్యేక మత ప్రాతిపదికన నియోజకవర్గాల ఏర్పాటు
    సి. ప్రావిన్సులకు కేంద్రం ద్వారా శాసనాధికారాల సంక్రమణ
    **కింది వాటిలో సరైన జవాబు గుర్తించండి.**
    1. ఎ 2. బి, సి
    3. ఎ, సి 4. ఎ, బి, సి



15. **భారత రాజ్యాంగ ముసాయిదాను తయారు చేసిన రాజ్యాంగ సభ సభ్యులు?**
    1. బ్రిటిష్ పార్లమెంట్ ద్వారా నామినేట్ అయినవారు
    2. గవర్నర్ జనరల్ ద్వారా నామినేట్ అయినవారు
    3. వివిధ ప్రావిన్సుల నుంచి శాసన సభలకు ఎన్నికైనవారు
    4. భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్ ద్వారా ఎన్నికైనవారు
16. **1946లో ఏర్పడిన అంతర కేబినెట్‌కి ఎవరు అధ్యక్షత వహించారు?**
    1. రాజేంద్ర ప్రసాద్
    2. జవహర్‌లాల్ నెహ్రూ
    3. సర్దార్ వల్లభాయ్ పటేల్
    4. రాజగోపాలాచారి
17. కింది వివరణలో ఏది సరైనది?
    1. 1946లో భారత రాజ్యాంగ నిర్మాణ సభ ప్రావిన్సుల అసెంబ్లీల ద్వారా ఎన్నికైంది.
    2. జవహర్‌లాల్ నెహ్రూ, ఎం.ఎ. జిన్నా, సర్దార్ వల్లభాయ్ పటేల్, భారత రాజ్యాంగ నిర్మాణ సభలో సభ్యులుగా ఉన్నారు
    3. రాజ్యాంగ నిర్మాణ సభ మొదటి సమావేశం 1947 జనవరిలో జరిగింది
    4. భారత రాజ్యాంగం 1950, జనవరి 26న ఆమోదింపబడింది.
18. **కింది వారిలో ఎవరు రాజ్యాంగ నిర్మాణ సభలో యూనియన్ రాజ్యాంగ కమిటీ చైర్మన్‌గా ఉన్నారు?**
    1. బి.ఆర్. అంబేద్కర్
    2. జె.బి. కృపలని
    3. జవరహర్‌లాల్ నెహ్రూ
    4. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
19. **1979లో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించిన రాష్ట్రం?**
    1. కేరళ 2. జమ్మూ కశ్మీర్
    3. పశ్చిమ బెంగాల్ 4. తమిళనాడు
20. **భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌లో పార్టీ ఫిరాయింపుల చట్టం నిబంధనలు పొందుపరచబడి ఉన్నాయి?**
    1. రెండో షెడ్యూల్
    2. ఐదో షెడ్యూల్
    3. ఎనిమిదో షెడ్యూల్
    4. పదో షెడ్యూల్
21. **కింది వాటిలో ఏది భారత రాజ్యాంగంలోని నాలుగో షెడ్యూల్‌కి చెందినది?**
    1. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీల జాబితా
    2. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన భాషలు
    3. గిరిజన ప్రాంతాల పాలన సంబంధిత నిబంధనలు
    4. రాజ్యసభ సీట్లను రాష్ట్రాల వారీగా కేటాయింపు చేయడం
22. **భారత యూనియన్‌లో ఒక కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌ను సవరించవలసి ఉంటుంది?**
    1. మొదటి 2. రెండవ
    3. మూడవ 4. ఐదవ
23. **భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌లో రాష్ట్రాల పేర్లు, వాటి భూభాగాల జాబితా పొందుపరిచారు?**
    1. మొదటి 2. రెండవ
    3. మూడవ 4. నాలుగో
24. **భారత రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్‌ను ఏ సవరణ ద్వారా చేర్చారు?**
    1. మొదటి సవరణ
    2. ఎనిమిదో సవరణ
    3. తొమ్మిదో సవరణ
    4. 42వ సవరణ
25. **కింది వివరణల్లో భారత రాజ్యాంగంలోని నాలుగో షెడ్యూల్ వివరించేది ఏది?**
    1. కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార పంపిణీల గురించి వివరిస్తుంది.
    2. రాజ్యాంగంలోని భాషల జాబితాను పొందుపరుస్తుంది
    3. ఆదివాసీ ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన అంశాలను పొందు పరుస్తుంది
    4. రాజ్యసభలో సీట్ల కేటాయింపు గురించి తెలుపుతుంది
26. **కింది వాటిలో ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్‌లో నాలుగు భాషలను కలిపి మొత్తం భాషల సంఖ్యను 22కి పెంచారు?**
    1. 90వ సవరణ చట్టం
    2. 91వ సవరణ చట్టం
    3. 92వ సవరణ చట్టం
    4. 93వ సవరణ చట్టం
27. **అనేక రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన, నియంత్రణ గురించి భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్ తెలుపుతుంది?**
    1. మూడవ 2. ఐదవ
    3. ఏడవ 4. తొమ్మిదవ
28. **కింది వాటిలో దేని ఆధారంగా భారత రాజ్యాంగాన్ని సమాఖ్య అని నిర్ణయించవచ్చు?**
    1. లిఖిత, దృఢ రాజ్యాంగం
    2. స్వతంత్ర న్యాయ వ్యవస్థ
    3. అవశిష్ట అధికారాలు కేంద్రానికి కల్పించారు
    4. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 4 | 4. 1 |
| 5. 1 | 6. 4 | 7. 2 | 8. 2 |
| 9. 4 | 10. 2 | 11. 2 | 12. 2 |
| 13. 3 | 14. 3 | 15. 3 | 16. 2 |
| 17. 1 | 18. 3 | 19. 3 | 20. 4 |
| 21. 4 | 22. 1 | 23. 1 | 24. 1 |
| 25. 4 | 26. 3 | 27. 2 | 28. 4 |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో